# వరంగల్ వాయిస్
Evening Daily


సంపుటి : 04 | సంచిక : 310
పేజీలు : 08 | వెల: రూ.5/-
సోమవారం
సెప్టెంబర్ 22, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net


## శరన్నవరాత్రోత్సవాలకు అంకురార్పణ



8లో..

- భద్రకాళి ఆలయంలో ప్రారంభమైన ఉత్సవాలు
- బాలాత్రిపుర సుందరిగా అమ్మవారి దర్శనం
- పోటెత్తిన భక్తులు



## 51 అడుగుల
## భారీ దుర్గామాత విగ్రహం

- హనుమకొండ రెడ్డి కాలనీలో ఏర్పాటు
- చూసేందుకు తరలి వస్తున్న భక్తులు

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హనుమకొండలోని రెడ్డి కాలనీలో మొట్టమొదటిసారిగా 51 అడుగుల ఎత్తైన దుర్గామాత విగ్రహాన్ని ప్రతిష్టించారు. రెడ్డి కాలనీ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ భారీ దుర్గామాత విగ్రహం శరన్నవరాత్రి ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఈ భారీ విగ్రహాన్ని చూసేందుకు స్థానికులు, భక్తులు పెద్దఎత్తున తరలివస్తున్నారు.

– వరంగల్ వాయిస్, హనుమకొండ



2లో..

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

- మాస్ ఒకేషనల్ జూనియర్ కాలేజీలో సందడి



8లో..

## అభివృద్ధి–సంక్షేమమే లక్ష్యం

- పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య



- 23న సీఎం రేవంత్ పర్యటన
- రూపురేఖలు మార్చడమే లక్ష్యంగా అడుగులు
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- గద్దెలకు నూతన డిజైన్, మెరుగైన సౌకర్యాలు
- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క

# మేడారానికి కొత్త కళ





ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన సమ్మక్క, సారలమ్మ మేడారం జాతరను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. మేడారం రూపురేఖలు మార్చడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతోపాటు తల్లుల గద్దెలకు నూతన డిజైన్ ఖరారు చేసే పనిలో పడ్డారు. ఈ మేరకు మేడారం అభివృద్ధి ప్రణాళికపై క్షేత్ర స్థాయిలో పూజారులను సంప్రదించి వారి సూచనల మేరకే అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాలని నిర్ణయించారు. మేడారం అభివృద్ధి ప్రణాళికపై ఇప్పటికే కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి సమీక్షించిన సీఎం క్షేత్ర స్థాయిలో పరిశీలించేందుకు 23న మేడారానికి రానున్నారు. పూజారుల సమక్షంలోనే అభివృద్ధికి సంబంధించిన డిజైన్ ను ఫైనలైజ్ చేయనున్నారు. ఇందుకు తగిన ఏర్పాట్లు చేయాల్సిందిగా ప్రభుత్వం నుంచి అధికారులకు సమాచారం అందింది. అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం రానున్న నేపథ్యంలో భారీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. సోమవారమే మేడారం చేరుకున్న మంత్రి సీతక్క దగ్గరుండి వివిధ పనులను పర్యవేక్షిస్తున్నారు. సీఎం పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు రాకుండా చూసుకుంటున్నారు. రేవంత్ రెడ్డి పర్యటనతో మేడారానికి కొత్తకల రానుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

-వరంగల్ వాయిస్, ములుగు

వివరాలు2లో..

# మేడారానికి కొత్తకళ

- 23న సీఎం రేవంత్ పర్యటన
- రూపురేఖలు మార్చడమే లక్ష్యంగా అడుగులు
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- గద్దెలకు నూతన డిజైన్, మెరుగైన సౌకర్యాలు
- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క



**వరంగల్ వాయిస్, ములుగు :** మేడారం అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి సబితను తన సోదరిగా భావించి చేవెళ్ల నుంచి పాదయాత్రను ప్రారంభించి అధికారంలోకి వచ్చారు. ఆ తర్వాత ప్రతీ ముఖ్యమైన పథకాన్ని అక్కడినుంచే ప్రారంభించేవారు. అదే తరహాలో రేవంత్ రెడ్డి సమ్మక్క, సారలమ్మల మీద నమ్మకంతో 2023 ఫిబ్రవరి 7న మేడారంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తన సోదరిగా భావించే ధనసరి సీతక్క నియోజవర్గంనుంచి పాదయాత్రను ప్రారంభించి విజయాన్ని సాధించారు. 2024లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి సమ్మక్క, సారలమ్మలను దర్శించుకున్నారు. 2026లో జరిగే మహా జాతరకు మేడారం రూపురేఖలు మార్చుతానంటూ హామీ ఇచ్చారు. ఈ మేరకు మేడారంలో చేపట్టనున్న శాశ్వత అభివృద్ధి పనులకు సీఎం అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు.

### బిజీ, బిజీగా సీతక్క..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం మేడారం సందర్శించనున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో పంచాయతి రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సోమవారమే మేడారం చేసుకొని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఎస్పీ షబరిష్ లతోపాటు ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. పలు అభివృద్ధి పనులపూ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవెన్యూ సీహెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్డీఓ వెంకటేష్, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గరావు, ఈఓ వీరస్వామి, ఏపీఓ వసంత రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### అధికారులతో సీతక్క సమీక్ష..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేసేందుకు అధికారులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. మేడారం మహాజాతరకు సంబంధించిన పనులకు శంకుస్థాపన, గద్దెల మార్పుపై ఫైనల్ డిజైన్ విడుదల వంటి కీలక కార్యక్రమాలు ఈ సందర్శనలో భాగంగా ఉన్నాయి. మంత్రి సీతక్క ఈ సందర్భంగా పలు శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సీఎం పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని, ప్రతి విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పర్యటన సజావుగా సాగేలా భద్రత, రవాణా, ఇతర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలన్నారు.

### తల్లులను దర్శించుకోనున్న సీఎం..

సీఎం రేవంత్ రెడ్డి హెలికాప్టర్ ద్వారా మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు మేడారం చేరుకోనున్నారు. ఆయన తొలుత సమ్మక్క–సారలమ్మ తల్లులను దర్శించుకుని, ఆ తర్వాత మేడారం మహాజాతరకు సంబంధించిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అదే సమయంలో, గద్దెల మార్పునకు సంబంధించిన ఫైనల్ డిజైన్‌ను కూడా విడుదల చేయనున్నారు. ఈ కార్యక్రమం మేడారం జాతరకు కొత్త ఒరవడిని అందించనుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. మేడారం జాతర తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలుస్తుంది. సీఎం పర్యటన ఈ ప్రాంతంలో అభివృద్ధి, సాంస్కృతిక వారసత్వ సంరక్షణకు ఊతమిస్తుందని స్థానికులు భావిస్తున్నారు. ఈ సందర్భంగా జరిగే కార్యక్రమాలు రాష్ట్రంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటకాన్ని మరింత ప్రోత్సహించే అవకాశం ఉంది. సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో అధికారులు, స్థానిక నాయకులు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేస్తున్నారు. ఈ సందర్శన రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా మేడారం జాతర భక్తులకు కీలకంగా మారనుంది. సమైక్య రాష్ట్రంలో కాని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాని రెండు సార్లు ఏ ముఖ్యమంత్రి అమ్మవార్లను దర్శించుకున్న దాఖలాలు లేవు.



### మానవత్వం చాటుకున్న మంత్రి..

సూర్యాపేట నుంచి ఏటూరునాగారానికి వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఏటూరునాగారం నుంచి చిన్నబోయిన పల్లికి వస్తున్న బైకును ఢీ కొట్టింది. దీంతో బైకుపై ప్రయాణిస్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపటి పర్యటన నేపథ్యంలో తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ సన్నిధిలో ఏర్పాట్లను పరిశీలించేందుకు మంగపేట వెళ్తున్న మంత్రి సీతక్క ప్రమాద సంఘటన వద్దకు చేరుకొని గాయలైన ద్విచక్ర వాహనదారుడిని హుటాహుటిన హాస్పటల్ కు తరలించి మానవత్వం చాటుకున్నారు. మంత్రి సీతక్క వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.







## ఘనంగా బతుకమ్మ సంబరాలు

- మాస్ ఒకేషనల్ జూనియర్ కాలేజీలో సందడి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బతుకమ్మ సంబరాల్లో భాగంగా రెండో రోజు సోమవారం హనుమకొండలోని మాస్ ఒకేషనల్ జూనియర్ కళాశాల ఆవరణలో బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి ఆటపాటలతో సందడి చేశారు. చిత్తూ చిత్తుల బొమ్మ శివుని ముద్దుల గుమ్మ బంగారు బొమ్మ దొరికేనమ్మా ఈ వాడలోన, ఒక్కేసి పువ్వేసి చందమామ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పాడుతూ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా బతుకమ్మ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. గౌరమ్మ యొక్క దీవెనలు మనందరి మీద ఉండాలని కోరారు. ఈ సంబరాల్లో విద్యార్థులతో కలిసి కాలేజీ చైర్మన్ పాము జ్యోతి, ఉపాధ్యావర్గం శైలజ, సుమలత, స్పందన, శ్రీలక్ష్మి ఆడి పాడారు. గౌరమ్మ యొక్క దీవెనలు మీ అందరికీ ఎల్లప్పుడూ ఉండాలని ఆయురారోగ్యాలతో, మంచి భవిష్యత్ కలగాలని, భగవంతుని ఆశీస్సులు ఉండాలని కాలేజీ సెక్రటరీ, ప్రిన్సిపాల్ పాము శ్రీనివాస్ కోరారు. అదే విధంగా ఆదివారం సాయంత్రం హనుమకొండ రాంనగర్ లోని భువనేశ్వరి మాత దేవాలయం ప్రాంగణంలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకల్లో ఆడపడుచులు అత్యధికంగా పాల్గొన్నారు.

## బీఓఐ ప్రాసెసింగ్ కార్యాలయం ప్రారంభం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** బ్యాంకు ఆఫ్ ఇండియా (బీఓఐ) ప్రాంతీయ రుణాల ప్రాసెసింగ్ కార్యాలయాన్ని వరంగల్ నగరం గోపాలస్వామి గుడి ప్రాంతంలో సోమవారం ఘనంగా ప్రారంభించారు. బీఓఐ తెలంగాణ జోనల్ మేనేజర్ ముఖేష్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి బ్యాంకు ప్రాసెసింగ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాసెసింగ్ కార్యాలయం ద్వారా వ్యాపార, వ్యవసాయ, గృహ నిర్మాణ, వాహనాలు, విద్య తదితర రుణాలు త్వరితగతిన అందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా తమ ఖాతాదారులకు, వినియోగదారులకు అందుబాటులో ఉండి సత్వర సేవలు అందించేందుకు ఈ బ్రాంచిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రేటర్ హైదరాబాద్ మినహా మిగతా తెలంగాణ జిల్లాలకు ఈ కార్యాలయం తన సేవలను అందిస్తుందని తెలిపారు. బీఓఐఓఏ జనరల్ సెక్రటరీ గాలేటి నాగేశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో బ్యాంక్ ఆఫ్ ఇండియాకి 120 సంవత్సరాల ఘన చరిత్ర ఉందన్నారు. ఖాతాదారుల సహకారంతో బ్యాంకు మరింత వృద్ధి చెందుతూ దేశాభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు చీఫ్ మేనేజర్ లు కె.మధుకర్ గౌడ్, కె.దీపక్, ఎస్ఎస్ చౌహాన్, మేనేజర్ లు గోపిక్రిష్ణ, జీవన్, రాజేష్, ఫీల్డ్ ఆఫీసర్లు, సిబ్బంది, కస్టమర్ లు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మను అవమానించిన సీఎం

◆ వెంటనే ఆయన క్షమాపణ చెప్పాలి
◆ ఆ తర్వాతే మేడారంలో అడుగుపెట్టాలి
◆ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** బతుకమ్మను అవమానించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు క్షమాపణ చెప్పిన తర్వాతే మేడారంలో అడుగుపెట్టాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం హన్మకొండలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉప ముఖ్యమంత్రి భట్టి సహా ముగ్గురు మంత్రులు "ఎంగిలి పూల బతుకమ్మ", "సజ్జల బతుకమ్మ" అంటూ బతుకమ్మను అవమానపరిచారని పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. వేలాది మహిళల సాక్షిగా బతుకమ్మను అగౌరవపరిచారని, తెలంగాణ ఉద్యమంలో స్ఫూర్తినిచ్చిన బతుకమ్మను అవమానపరిచినందుకు సీఎం, మంత్రులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 250 చోట్ల రైతులు యూరియా కోసం క్యూలైన్లలో నిలబడ్డారని, కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ విధానాల వల్ల వృద్ధులు, మహిళలు, పిల్లలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. లక్షా 20 వేల మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందని ప్రభుత్వం చెబుతున్నా, ఆలస్యంగా వస్తే ఉపయోగం ఉండదని చెప్పారు. యూరియా బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 50శాతం మేర పంట దిగుబడి తగ్గిందని, దీనికి సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని అన్నారు. పంట నష్టాన్ని అంచనా వేసి, దిగుబడి తగ్గిన ప్రతి ఎకరాకు రూ. 25 వేలు సబ్సిడీ రూపంలో నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం రైతుల నష్టాన్ని స్వయంగా పరిశీలించి పరిహారం ఇచ్చిందని గుర్తు చేశారు. మేడారం జాతరలో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో రేవంత్ రెడ్డి విఫలమయ్యారని, ఇంకా రూ. 275 కోట్ల పంట బోనస్ పెండింగ్‌లో ఉందని, రుణమాఫీ కేవలం 46శాతం మాత్రమే పూర్తయిందని తెలిపారు. రాబోయే మేడారం జాతరకు జంపన్న వాగుకు గోదావరి జలాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దేవాదుల ఫేజ్-3లో భాగంగా రామప్పను బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా మార్చారని, దీనిపై సీఎం సమీక్షించి స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే దమ్ము కాంగ్రెస్ పార్టీకి లేదని, ఈ ఎన్నికల్లో గ్రామీణ ప్రజలు కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ సమావేశంలో రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్ కుసుమ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ -బీఆర్ఎస్ దొందు దొందే

**బీజేపీ మండలాధ్యక్షుడు రామకృష్ణ**



**వరంగల్ వాయిస్, శాయంపేట :** కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఇసుక అక్రమ రవాణాలో భాగస్వాములని, ప్రజా సమస్యలను గాలికొదిలేశాయని బీజేపీ మండలాధ్యక్షుడు నరహరశెట్టి రామకృష్ణ ఆరోపించారు. సోమవారం జీపీ కార్యాలయ ఆవరణలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని ఆయన అన్నారు. ఈ రెండు పార్టీలు ఒకరిపై ఒకరు భూకబ్జా ఆరోపణలు చేసుకుంటున్నారని, వారి చరిత్రంతా అవినీతిమయమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలు పట్టించుకోకుండా, అక్రమ దోపిడీయే వారి లక్ష్యమని విమర్శించారు. మండలంలో అనేక ప్రజా సమస్యలు ఉన్నప్పటికీ, వాటిని విస్మరించి ఇరు పార్టీలు పరస్పర ఆరోపణలతో పబ్బం గడుపుకుంటున్నాయని రామకృష్ణ అన్నారు. యూరియా సమస్య, అలాగే ఆరు గ్యారెంటీల్లో భాగంగా మహిళలకు ఇస్తానన్న రూ. 2500 మహాలక్ష్మి పథకం, కొత్త పెన్షన్ల పంపిణీ వంటి విషయాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ రెండు పార్టీలకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాయరాకుల మొగిలి, జిల్లా ఉపాధ్యక్షురాలు కోడెపాక స్వరూప, మండల ప్రధాన కార్యదర్శి భూతం తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## మెగా ఆయుర్వేద వైద్య శిబిరం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** 10వ జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని, వరంగల్ నగరంలోని శంభునిపేటలోని పోతన లైబ్రరీలో ఉచిత మెగా ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని యునైటెడ్ నేషన్స్ రిసోర్స్ సెంటర్ తెలంగాణ స్టేట్ చాప్టర్, అభ్యుదయ సేవా సమితి, ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి సంయుక్తంగా నిర్వహించాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అనంతలక్ష్మి ప్రభుత్వ ఆయుర్వేద మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. అనసూర్య మాట్లాడుతూ ఆయుర్వేదం కేవలం ఒక వైద్య విధానం మాత్రమే కాదని, అది ఒక జీవనశైలి అని అన్నారు. రోగాలు రాకుండా నివారించడమే ఆయుర్వేదం ప్రధాన లక్ష్యమని, సమతుల్యమైన జీవనశైలి ద్వారా శరీరం, మనసు, ఆత్మను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని ఆమె వివరించారు. ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జె. హరికిషన్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో, డాక్టర్ బల్నే సాంబమూర్తి, ధర్మపురి రాజగోవిందు, మండల పరశురాములు, డాక్టర్ కె. అశోక్ కుమార్, డాక్టర్ శ్రవణ్, డాక్టర్ టి. ఈశ్వర్, డాక్టర్ కె. జగన్ మోహనాచార్య, డాక్టర్ పి. కల్యాణ్, డాక్టర్ జి. కవిత, డాక్టర్ సదియా తస్వీన్, డాక్టర్ ఎ. శివానీ, డాక్టర్ శ్రీజా, డాక్టర్ అఫ్రోజ్, డాక్టర్ రాజ్‌కుమార్, డాక్టర్ శివ, కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ సభ్యులు వడ్నాల నరేందర్, మంథెన సునీత, స్థానిక నాయకులు గుండు బాబురావు, నాగపురి బాలకృష్ణ, మండల సురేష్, గౌడ సమ్మయ్య, బతిని రవికుమార్, ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి ఫార్మసిస్ట్ బైరి శంకర్, ఎంఎన్ఓ దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తడి పోస్తున్న తొర్రూరు పెద్ద చెరువు

● రైతుల ఆనందం, బీఆర్ఎస్ నేతల పూజలు



**వరంగల్ వాయిస్, తొర్రూరు:** ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి తొర్రూరులోని పెద్ద చెరువు నిండి మత్తడి పోసింది. గత ఏడాది నుంచి ఎండిపోయిన చెరువు తిరిగి నిండటంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. చెరువు నిండిన సందర్భంగా, బీఆర్ఎస్ నాయకులు సంప్రదాయబద్ధంగా గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పసుపు, కుంకుమ, పూలు, చీర, చాటను సమర్పించి మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కర్నే సోమయ్య, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు కుర్ర శ్రీనివాస్, ప్రమోద్, ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కర్నే సోమయ్య మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎస్సారెస్పీ కాలువ ద్వారా వర్షాలతో సంబంధం లేకుండా చెరువులు నిండేవని గుర్తు చేశారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం వచ్చాక రైతులు వర్షం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, ఎరువులు, యూరియా వంటి సదుపాయాలు లభించక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన విమర్శించారు. భారీ వర్షాలతో తొర్రూరు మండలంలోని అన్ని చెరువులు నిండే అవకాశం ఉండటంతో రైతాంగం హర్షం వ్యక్తం చేస్తోంది.

## దేవాలయాల అభివృద్ధికి కృషి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి-నీలిమా, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య ఆదివారం భద్రకాళి అమ్మవారిని, వేయి స్తంభాల రుద్రేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని భద్రకాళి అమ్మవారిని, రుద్రేశ్వర స్వామివారిని సందర్శించిన ఎమ్మెల్యే నాయిని, ఎంపీ కావ్య జ్యోతి వెలిగించి నవరాత్రి ఉత్సవాలను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అల్లుడు విష్ణు వర్ధన్ రెడ్డి కూడా కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. వేయి స్తంభాల దేవాలయంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి దర్శనానికి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారి కృపా కటాక్షాలు ప్రజలందరికీ ఉండాలని కోరుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తుందని, ఉత్సవాలకు ఉచిత విద్యుత్తు సరఫరా చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ల ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, భక్తులు, అధికారులు పాల్గొన్నారు.

## యూరియా కొరత లేకుండా చూడండి

**ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**



**వరంగల్ వాయిస్, పరకాల :** రైతులకు యూరియా కొరత తలెత్తకుండా చూడాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. సోమవారం పరకాలలోని తన క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతుల అవసరాలకు తగినట్లుగా యూరియా ఎరువులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మండలాల వారీగా యూరియా సరఫరాను పర్యవేక్షించాలని, టోకెన్ పద్ధతిలో స్టాక్‌ను బట్టి రైతులకు యూరియా బస్తాలు అందించాలని ఆదేశించారు. ఇప్పటికే రావాల్సిన కోటా వచ్చిందని, సకాలంలో పంపిణీ చేయాలన్నారు. కొందరు నాయకులు రాజకీయ ప్రయోజనాల కోసం యూరియాపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ సమావేశంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

## కేటీపీపీలో కొలువుదీరిన దుర్గాదేవి



**వరంగల్ వాయిస్, గణపురం :** మండలంలోని కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ (కేటీపీపీ)లో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. కేటీపీపీ దుర్గాదేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో, చీఫ్ ఇంజనీర్ చిట్టాప్రగడ శ్రీ ప్రకాష్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి విగ్రహాన్ని కోల్ హ్యాండ్లింగ్ ప్లాంటు సూపరింటెండెంట్ ఇంజనీర్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ కేటీపీపీలో పనిచేస్తున్న సుమారు 2 వేల మంది ఉద్యోగులు, కార్మికులు, వారి కుటుంబాలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని దుర్గాదేవిని కోరుకున్నారు. అందరూ క్షేమంగా విధులు నిర్వర్తించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల సూపరింటెండెంట్ ఇంజనీర్లు, దుర్గాదేవి ఉత్సవ కమిటీ సభ్యులు, ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఆదరించండి

◆ గెలిచిన నాటి నుంచి ప్రజల్లోనే ఉన్నా
◆ సంక్షేమ పథకాలలో జాప్యం లేదు
◆ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** ప్రజలు ఓటు వేసి గెలిపించిన రోజు నుంచే తాను ప్రజల్లోనే ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో జరిగిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎంపీ కడియం కావ్యతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఎటువంటి జాప్యం చేయడం లేదని తెలిపారు. పేదల కోసం, అణగారిన వర్గాల కోసం, ప్రతి కుటుంబం గౌరవంగా జీవించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ కు సంబంధించి 135 మంది లబ్ధిదారులకు రూ. 1,35,15,600 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. సీఎంఆర్ఎఫ్ కు సంబంధించి 128 మంది లబ్ధిదారులకు రూ. 43,28,000 విలువైన చెక్కులను అందజేశారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి 262 మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందించారు. నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఒకే రోజు దాదాపు రూ. 2 కోట్ల విలువైన పథకాలు పశ్చిమ వరంగల్ ప్రజలకు అందడం కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే సాధ్యమైందని అన్నారు. ఇవి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు అభివృద్ధిని పట్టించుకోకుండా అబద్ధపు ప్రచారాలు చేస్తున్నాయని, ప్రజల మనసుల్లో అనుమానాలు కలిగించేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. గత 20 ఏళ్ల పాలనలో వరంగల్‌ను అభివృద్ధిలో వెనుకబాటుకు గురిచేసినవారు నేడు మంచివారమని చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు. స్వరాష్ట్రం, స్వలాభం, ఆత్మగౌరవం పేర్లతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్న నాయకులకు ప్రజలే బుద్ధి చెప్పాలన్నారు. తన ప్రతి పని ప్రజల కోసమేనని, వ్యక్తిగత లాభం కోసం కాదని ఆయన స్పష్టం చేశారు. రాజకీయ లబ్ధి కోసం పేద ప్రజలను అస్త్రంగా మలచుకుంటున్న ప్రతిపక్షాలకు భిన్నంగా, తాను పేదల ఆత్మీయుడిగా, సహాయకుడిగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయంలో భవాని మాల ధారణ



**వరంగల్ వాయిస్, రేగొండ :** శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని రేగొండ మండలంలోని శ్రీ శ్వేత వారాహి అమ్మవారి ఆలయంలో భక్తులు భవాని మాల ధరించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఏదునూతల నిషిధర్ రెడ్డి కూడా మాల స్వీకరించారు. సోమవారం ఉమ్మడి రేగొండ మండల కేంద్రంలో పరకాల–భూపాలపల్లి ప్రధాన రహదారిపై ఉన్న శ్రీ శ్వేత వారాహి మాత ఆలయంలో అమ్మవారి ఉపాసకులు దాసరి వేణు గురుస్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. భక్తులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులతో సహా దాదాపు పది మంది భవాని మాల ధరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్రమైన నవరాత్రులలో ఉపవాస దీక్షలు చేపట్టి భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించడం జరుగుతుందని తెలిపారు. అమ్మవారి కృపా కటాక్షాలు జిల్లా ప్రజలపై, ముఖ్యంగా రేగొండ గ్రామ ప్రజలపై ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు. వారాహి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. మాల ధరించిన వారిలో రేగొండ మాజీ ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి, మాజీ ఎంపీటీసీ మైన భిక్షపతి, మాజీ ఉప సర్పంచ్ గండి తిరుపతి, సామల తిరుపతి రెడ్డి, శివకృష్ణ, దేవాకారి ప్రతాప్, సామల సురేందర్ రెడ్డి, ఎల్లండి నరేష్, కందుకూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన యువతికి సన్మానం



**వరంగల్ వాయిస్, గణపురం:** మండల కేంద్రానికి చెందిన దళిత యువతి బొల్లి భవ్యశ్రీ ఎంబీబీఎస్ సీటు సాధించిన సందర్భంగా ఆమెను అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆసిఫాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించిన బొల్లి భవ్యశ్రీ, ఎమ్మార్పీఎస్ భూపాల్‌పల్లి జిల్లా నాయకులు బొల్లి బాబు, ప్రేమలత దంపతుల కుమార్తె. ఈ సందర్భంగా ఆమెను స్వీట్లు, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ రాష్ట్ర వైస్ చైర్మన్ దూడపాక శంకర్, మాజీ సర్పంచ్ కట్ల శంకరయ్య, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు ఆరుముళ్ల ఎల్లస్వామి, మాజీ అధ్యక్షుడు దూడపాక దుర్గయ్య, ఆలూరి మొగిలి, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి ఎలుక పెల్లి రమేష్, ఎమ్మార్పీఎస్ మాజీ మండలాధ్యక్షుడు దూడపాక శ్రీనివాస్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు దూడపాక పున్నం పాల్గొన్నారు.

## వరి పంటల పరిశీలన



**వరంగల్ వాయిస్, దామెర :** మండలంలోని కొగిలివాయి గ్రామంలోని వరి పంటలను వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామ రైతులు కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పంటల పరిస్థితిని పరిశీలించి, రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రాకేష్, ఏఈవో రామకృష్ణ, రైతు నాయకులు మానుపాటి లాలయ్య, కొండ్రి రజిని కుమార్, సురేష్ పాల్గొన్నారు. వారు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రస్తుతం వరి పొట్ట దశలో ఉన్నందున ఎరువుల యాజమాన్యాన్ని సరిగా చేపట్టాలని సూచించారు. ఒక ఎకరానికి 25 కిలోల యూరియా, 25 కిలోల పొటాష్ ఎరువులు కలిపి వేసినట్లయితే, వరి కంకి బలంగా తయారవుతుందని, తాలు గింజలు ఏర్పడకుండా ఉంటాయని వివరించారు. వరిలో ఆకు చుట్టుపురుగు ఉనికిని గమనించామని, దీని నివారణకు లీటర్ నీటికి 2 మిల్లీలీటర్ల క్లోరోఫ్రోపైరీఫాస్ 20 ఈసీ కలిపి పిచికారీ చేసుకోవాలని సలహా ఇచ్చారు. వరి పొట్ట దశలో కంకి నల్లి ఆశించే అవకాశం ఉంటుందని, దానిని నివారించడానికి ముందు జాగ్రత్తగా లీటర్ నీటికి 2 మిల్లీలీటర్ల ప్రొఫెనోఫాస్ కలిపి పిచికారీ చేసుకోవాలని సూచించారు.

## గ్రామ పరిశుభ్రతకు సహకరించాలి

**బహిరంగ మల విసర్జన నిషేధంపై అవగాహన ర్యాలీ**



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలో బహిరంగ మల, మూత్ర విసర్జనను నిషేధించాలని ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి, గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఈ సాయంత్రం ప్రధాన వీధుల్లో ఫ్లెక్సీ ప్రదర్శనతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ముఖ్యంగా చెరువు కట్ట వద్ద బతుకమ్మ ఆడే మహిళల పవిత్రతను దృష్టిలో ఉంచుకొని, ఆ ప్రాంతంలో బహిరంగ మల, మూత్ర విసర్జన చేయవద్దని కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువకులు, ప్రజలు, కమిటీ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. గ్రామ మహిళల గౌరవం, గ్రామం పరిశుభ్రత కోసం నిర్వహించిన ఈ కార్యక్రమం పట్ల మహిళలు, ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ ర్యాలీ ద్వారా కొంత మార్పు వస్తుందని కమిటీ ఆశాభావం వ్యక్తం చేసింది. తమ ప్రయత్నానికి మద్దతు తెలుపుతూ, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో సహకరించాలని గ్రామ అభివృద్ధి కమిటీ ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

## బస్సు సర్వీసు నడపాలి

**ఆర్టీసీ అధికారులను కలిసి గ్రామస్తుల వినతి**



**వరంగల్ వాయిస్, పరకాల :** తమ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ గట్లకానిపర్తి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు పరకాల ఆర్టీసీ డిపో మేనేజర్‌ను కలిశారు. పరకాల నుంచి వెల్లంపల్లి, పోచారం, గట్లకానిపర్తి, మాందారిపేట, శాయంపేట మీదుగా నర్సంపేట వరకు బస్సు సర్వీసును ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ బస్సు సర్వీసు వలన దాదాపు ఏడు గ్రామాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని గ్రామ కమిటీ సభ్యులు డిపో మేనేజర్‌కు వివరించారు. దీనికి డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి, అదనపు బస్సులు వచ్చినప్పుడు తప్పకుండా సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం నడుస్తున్న పరకాల–నర్సంపేట బస్సు రూటును మార్చడానికి నర్సంపేట డిపో మేనేజర్‌ను కలవమని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వెల్లంపల్లి, పోచారం, గట్లకానిపర్తి తదితర గ్రామాల ప్రజలు, గట్లకానిపర్తి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కేయూ కూడలిలో అన్నదానం



**వరంగల్ వాయిస్, కేయూ:** అయ్యప్ప స్వామి వారి జన్మదినాన్ని పురస్కరించుకొని అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ, హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేయూ కూడలిలో మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ సిరంగి సునీల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ అన్నదాన కార్యక్రమంలో రాష్ట్ర జోనల్ కార్యదర్శి కంకటి సాగర్ గౌడ్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు బయన సంతోష్ కుమార్, కార్యదర్శి పెరుమాండ్ల శ్రీనివాస్ గౌడ్, ట్రెజరర్ సుదర్శన్, పీఆర్ఓ గంగారపు బాలరాజు, వాలంటరీ కమాండెంట్ అగపాటి అజయ్ కుమార్ గౌడ్, కొంద శ్రీనివాస్, జితేందర్ గురుస్వామి, దుశెట్టి భాస్కర్ స్వామి, ప్రమోద్, ఆగపాటి మనిందర్, ఆచార్య వెంకటేశ్వర్లు గురుస్వామి, ఈసీ సభ్యులు, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్ ఉద్యోగులకు పండుగ అడ్వాన్స్ ఇవ్వాలి



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** సింగరేణిలో లక్షల రూపాయల జీతం పొందే పర్మినెంట్ కార్మికులకు రూ. 25 వేల దసరా అడ్వాన్స్ ఇస్తున్నప్పుడు, ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా కనీసం రూ. 20 వేల పండుగ అడ్వాన్స్ ఇవ్వాలని ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం పర్మినెంట్ కార్మికులకు రూ. 25 వేల దసరా అడ్వాన్స్ చెల్లించడానికి సర్క్యులర్ జారీ చేసిందని, అయితే తెలంగాణ ప్రభుత్వం ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు మొండి చేయి చూపడం సరికాదని ఆయన అన్నారు. పర్మినెంట్ ఉద్యోగులకు అడ్వాన్స్ ఇవ్వడాన్ని తాము వ్యతిరేకించడం లేదని, వారికి రూ. 50 వేలు చెల్లించాలని కూడా కోరుతున్నామని చెప్పారు. ప్రతి సంవత్సరం పర్మినెంట్ ఉద్యోగులతో కలిసి శ్రమించి సంస్థ అభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తున్న ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను విస్మరించడం తగదని ఆయన పేర్కొన్నారు. తమకు కూడా పండుగ ఉంటుందని ప్రభుత్వం గుర్తించాలని, వారికి కూడా రూ. 20 వేల దసరా అడ్వాన్స్ చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్‌హెచ్ఎం ఉద్యోగులందరి తరపున ఈ డిమాండ్‌ను చేస్తున్నామని తెలిపారు.

# లబ్ధిదారుల ఎంపికలో అక్రమాలు

◆ అర్హులైన పేదలకు న్యాయం చేయండి
◆ దళిత బహుజన ఫ్రంట్ ఆరోపణ



**వరంగల్ వాయిస్, ఆత్మకూరు :** ఇందిరమ్మ ఇళ్లు, పాడి గేదెల పథకం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో అక్రమాలు జరిగాయని దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) జిల్లా కార్యదర్శి చుంచు నరేష్ ఆరోపించారు. అర్హులైన నిరుపేదలను కాదని కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన అన్నారు. ఈ సమస్యపై డీఎస్పీ, డీబీఎఫ్, ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ సందీప్‌కు వినతిపత్రం అందజేశారు. చుంచు నరేష్ మాట్లాడుతూ నాగయ్యపల్లి గ్రామంలో సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో కాంగ్రెస్ పార్టీ వారికి మాత్రమే ప్రాధాన్యత కల్పించి, నిరుపేదలకు అన్యాయం చేశారని తెలిపారు. ఈ విషయం ప్రజా సంఘాలు ఇటీవల నిర్వహించిన నిజనిర్ధారణలో తేలిందని అన్నారు. లబ్ధిదారుల ఎంపిక గ్రామసభల ద్వారా పారదర్శకంగా జరగాలని, పార్టీలకతీతంగా పేదలకు ప్రాధాన్యత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాల అక్రమాలపై ప్రశ్నిస్తున్న ప్రజా సంఘాల నాయకులపై తప్పుడు ఆరోపణలు చేస్తూ, వారిని అణచివేయాలని కాంగ్రెస్ నాయకులు చూస్తున్నారని నరేష్ హెచ్చరించారు. ప్రశ్నించడం రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ప్రజాస్వామ్య విలువలకు ఇది స్ఫూర్తి అని పేర్కొన్నారు. తమ ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా బెదిరింపులకు పాల్పడితే సహించేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ జిల్లా అధ్యక్షుడు మైదం రవి మహారాజ్, ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, డీఎస్పీ మండల అధ్యక్షుడు బాగాజీ రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చండీ హోమం



**వరంగల్ వాయిస్, రేగొండ:** మండల కేంద్రంలోని శ్రీ శ్వేత వారాహి లక్ష్మీ మాత ఆలయంలో సోమవారం ఉపాసకులు వేణు ఆధ్వర్యంలో చండీ హోమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పూలతో సుందరంగా అలంకరించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని రేగొండ మండలంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి భవానీ మాల దీక్ష స్వీకరించారు. ప్రత్యేకంగా అలంకరించిన హోమ గుండంలో అమ్మవారి మంత్రోచ్చారణలతో సుగంధ ద్రవ్యాలను వేస్తూ హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నిషిధర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పున్నం రవి, మైస భిక్షపతి, గండి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కుల వ్యవస్థపై పోరాటం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సామాజిక విప్లవకారుడు జ్యోతిబాపూలే స్థాపించిన "సత్యశోధక్ సమాజ్" 152వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 24 నుండి 30 వరకు "కుల నిర్మూలన ఆచరణాత్మక కార్యక్రమాలు" విస్తృతంగా నిర్వహించాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి పిలుపునిచ్చారు. సోమవారం హనుమకొండ జిల్లా కేంద్రంలో జరిగిన వరంగల్ డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత పాలకవర్గాలు దేశంలో కుల వ్యవస్థను పెంచి పోషిస్తున్నాయని, దీనివల్ల దళిత, గిరిజన, ఆదివాసీ వర్గాలపై వివక్ష, దాడులు, హత్యలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తరతరాలుగా కుల వ్యవస్థ ప్రజలను పీడిస్తోందని, ఈ వ్యవస్థను రూపుమాపడానికి జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వంటి మహనీయులు అలుపెరుగని పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ప్రజలంతా కుల నిర్మూలన భావజాలాన్ని పెంపొందించుకోవాలని, కుల, మతాలు లేని సమానత్వ సమాజ స్థాపన కోసం వర్గ పోరాటాల్లో క్రియాశీలక భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ వరంగల్ డివిజన్ కార్యదర్శి బొట్ల రాకేష్, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. నరసింహారావు, టీయూసీఐ జిల్లా నాయకులు ల్యాదల్ల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బస్సు, బస్టాండ్ సదుపాయాలు కల్పించాలి



**వరంగల్ వాయిస్, దామెర :** మండలంలో బస్సు సౌకర్యాల లేమితో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని కోరుతూ బీజేపీ మండల అధ్యక్షుడు వెల్పుల రాజ్‌కుమార్ హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని గ్రీవెన్స్ సెల్‌లో డీఆర్ఓ (ఎస్సారెస్పీ ప్రత్యేక కలెక్టర్) వై.వి. గణేష్‌కు వినతిపత్రం సమర్పించారు. రాజ్‌కుమార్ సమర్పించిన వినతిపత్రంలో పేర్కొన్న ముఖ్యాంశాలు దామెర మండల కేంద్రంలో బస్‌షెల్టర్ లేకపోవడంతో వర్షం, ఎండలో ప్రజలు రోడ్డు పక్కన నిలబడాల్సి వస్తోంది. వెంటనే బస్‌షెల్టర్ నిర్మించాలి. హనుమకొండ–దామెర–పరకాల వరకు బస్సు సర్వీసులను పెంచాలి. లాదెళ్ల, సింగరాజుపల్లి, వెంకటాపురం, పులుకుర్తి, గట్లకానిపర్తి, వెల్లంపల్లి, రాజిపేట గ్రామాల్లో బస్సు ఆగేలా మార్గం ఏర్పాటు చేయాలి. ఉరుగొండలో ఎక్స్‌ప్రెస్ బస్సు హాల్ట్ ఏర్పాటు చేయాలి. దీనివల్ల సీతారాంపురం, పసరగొండ, దమ్మన్నపేట, ఓగులాపూర్, తక్కలపాడు, ముస్త్యాలపల్లి గ్రామాల ప్రజలకు సౌలభ్యం కలుగుతుంది. పసరగొండ మార్గం, ఓగులాపూర్–తక్కలపాడు–ముస్త్యాలపల్లి మార్గాల్లో ప్రస్తుతం బస్సు సర్వీసులు లేవు, వాటిని వెంటనే పునరుద్ధరించాలి. గ్రామీణ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన ప్రత్యేక కలెక్టర్‌ను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువ మోర్చా కార్యవర్గ సభ్యుడు బత్తుల సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఏర్పాట్లపై పంచాయతీ కార్యదర్శుల ఆవేదన

**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** బతుకమ్మ పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో వరంగల్ జిల్లాలో ఏర్పాట్లు కనిపించడం లేదు. పండుగకు నిధులు లేక, గత బిల్లులు మంజూరు కాక పంచాయతీ కార్యదర్శులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును కలిసి వినతిపత్రం సమర్పించారు. పండగ ఏర్పాట్లకు నిధులు లేకపోవడంతో ఆలయాలు, కూడళ్లు బోసిపోయి కనిపిస్తున్నాయి. వెయ్యి స్తంభాల ఆలయం మినహా ఇతర ప్రాంతాల్లో బతుకమ్మ వేడుకల కోసం కనీస ఏర్పాట్లు కూడా జరగలేదు. గతంలో సర్పంచులు, స్థానిక నాయకులు పండుగ ఏర్పాట్లలో చురుకుగా పాల్గొనేవారు. అయితే, సర్పంచులు లేకపోవడం, ఎన్నికలు జరగకపోవడంతో స్థానిక నాయకులు ముఖం చాటేస్తున్నారు. ఈ నేపథ్యంలో, పంచాయతీ కార్యదర్శులు దాతల సహాయం కోరుతూ పండుగ ఏర్పాట్లు చేస్తున్నారు.

## డ్రంకెన్ డ్రైవ్‌లో 10 మందికి జైలు శిక్ష

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, అడిషనల్ డీసీపీ ఆర్.ప్రభాకర్ రావు, ఏసీపీ టి.సత్యనారాయణ పర్యవేక్షణలో వరంగల్ ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 28 మందిని మేజిస్ట్రేట్ అబ్బోజు వెంకటేశం ఎదుట హాజరుపరిచారు. ఈ సందర్భంగా 10 మందికి జైలు శిక్ష, 18 మందికి జరిమానా విధించారు. డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వారిలో 10 మందికి రెండు రోజుల జైలు శిక్ష విధించి హుజురాబాద్ సబ్ జైలుకు పంపారు. మిగిలిన 18 మందికి రూ. 24,500 జరిమానా విధించారు. అంతేకాకుండా, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన ఇద్దరు వ్యక్తులకు కోర్టులో హాజరుపరిచి రూ. 800 జరిమానా విధించినట్లు వరంగల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కె. సుజాత తెలిపారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండలోని ప్రభుత్వ వృత్తి విద్య జూనియర్ కళాశాల, జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్–1, 2 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏడు రోజుల ప్రత్యేక శిబిరం మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లు శ్రమదానం చేసి కార్యాలయాలు, పాఠశాల ప్రాంగణాలను శుభ్రం చేశారు. మూడో రోజు శిబిరంలో భాగంగా వలంటీర్లు ఉదయాన్నే వ్యాయామం అనంతరం శ్రమదానం చేశారు. జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలోని మండల పరిషత్ కార్యాలయం పరిధిలో దట్టంగా పెరిగిన ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. అదేవిధంగా పాఠశాలకు వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపులా పెరిగిన ముళ్ల పొదలను, పిచ్చి మొక్కలను తొలగించి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని కొనసాగించారు. మధ్యాహ్నం నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో హనుమకొండ చైల్డ్ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యుడు కె. దామోదర్, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, వాటి పరిణామాలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. యుక్త వయసులో హార్మోన్ల పెరుగుదల, వాటి ప్రభావాల




గురించి వివరిస్తూ అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం దామెర మండల ఐసీడీఎస్ సూపర్వైజర్ బి.పద్మావతి పోషణ్ అభియాన్ కార్యక్రమం గురించి వివరిస్తూ, బాలికలు రక్తహీనత నివారణకు పోషకాహారం తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఆర్. ప్రవీణ్ కుమార్, డాక్టర్ ఎస్.శ్రీనివాస్, పి.మహేందర్, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో పోషణ మాసం



**వరంగల్ వాయిస్, నడికూడ:** మహిళలు, చిన్నారుల్లో పోషకాహార లోపాలు, రక్తహీనతను నివారించే ఉద్దేశ్యంతో నడికూడ గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్ 1లో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. సూపర్వైజర్ హేమలత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సీడీపీఓ స్వాతి, ఎంపీడీఓ విమల పాల్గొన్నారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ పోషణ మాసం ప్రాముఖ్యత, పోషకాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసీసీ డే సందర్భంగా టీచింగ్, లెర్నింగ్ మెటీరియల్‌ను ప్రదర్శించారు. అనంతరం, పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి సూపర్వైజర్ శ్రీదేవి, ఏపీఓ విద్యావతి, భిక్షపతి, అంగన్‌వాడీ టీచర్లు, కిశోర బాలికలు, తల్లులు పాల్గొన్నారు.

# పాత్రికేయులు నిత్యం అధ్యయనం చేయాలి



- జర్నలిస్టులకు అక్రిడేషన్, హెల్త్ కార్డులు ఇవ్వాలి
- సమస్యలు వెంటనే పరిష్కరించాలి
- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య

**వరంగల్ వాయిస్, వరంగల్ :** పాత్రికేయులు తమ బాధ్యతల్లో రాణించాలంటే నిరంతరం అధ్యయనం చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అసెంబ్లీ మీడియా కమిటీ సభ్యులు బి. బసవపున్నయ్య అన్నారు. వరంగల్ శివనగర్‌లోని సాయి కన్వెన్షన్ హాల్‌లో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభలు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పొడేటి అశోక్ అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా బసవపున్నయ్య మాట్లాడుతూ, పాత్రికేయుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు, వృద్ధ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మహిళా జర్నలిస్టులకు యాజమాన్యాలు రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు, ఆరోగ్య కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూనియన్ సమిష్టి నిర్ణయం మేరకు పనిచేయాలని సూచించారు. వరంగల్‌లో కొందరు నాయకత్వం మారుతుందనే భయంతో కమిటీలు వేస్తున్నారని, అవి చెల్లవని స్పష్టం చేశారు. త్వరలో ప్రభుత్వం జర్నలిస్టులకు అవార్డులు ఇవ్వనుందని తెలిపారు. టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ మాట్లాడుతూ పాత్రికేయులు ప్రజల సమస్యలపై వార్తలు రాసి, తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. వరంగల్ ఇన్‌ఛార్జ్ ఇ. చంద్రశేఖర్ మాట్లాడుతూ, టీడబ్ల్యూజేఎఫ్ వర్కింగ్ జర్నలిస్టులతో నడుస్తున్న సంఘమని, వారి కోసం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు.

### నూతన కమిటీ ఎన్నిక..

ఈ సందర్భంగా వరంగల్ జిల్లాకు నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పొడేటి అశోక్, కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్, కోశాధికారి గాయపు రాజు రెడ్డి, జాతీయ కౌన్సిల్ సభ్యుడు ఆనంతుల రమేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా మచ్చిక వెంకటేశ్వర్లు, ఈర్ల సురేందర్, జోగుల కుమారస్వామి, ఉపాధ్యక్షులుగా కందికట్ల వెంకట్, కొమ్ము రాజు, గుగులోత్ కిషన్, బోనాల సాంబయ్య, సహాయ కార్యదర్శులుగా గవినోళ్ల విజయ్ భాస్కర్ రెడ్డి, గడ్డం భాస్కర్, మొదరబోయిన శ్రీనివాస్, సధిరం కుమార్, జిల్లా రమేష్, ఈసీ సభ్యులుగా 15 మంది సభ్యులు ఎన్నికయ్యారు.

# బంధువులకు యూరియా

## కమలాపూర్‌కు 20 బస్తాలు తరలింపు

## నాగారం ఏఈఓ కాటం రాజుపై విమర్శలు



**వరంగల్ వాయిస్, పరకాల :** రైతులకు యూరియా లభించక తీవ్ర ఇబ్బందులు పడుతుండగా, నాగారం వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) కాటన్ రాజు తన బంధువుల కోసం సుమారు 20 బస్తాల యూరియాను కమలాపూర్ మండలానికి పంపించారనే ఆరోపణలు తీవ్ర విమర్శలకు దారితీశాయి. దీనిపై నాగారం రైతు బొజ్జం తిరుపతి ఆవేదన వ్యక్తం చేశారు. నాగారం రైతులకు యూరియా ఇవ్వడానికి నిబంధనలు అడ్డు చెబుతున్న ఏఈఓ, తన బంధువుల కోసం మాత్రం నిబంధనలను ఉల్లంఘిస్తూ రైతులకు దక్కాల్సిన యూరియాను కొల్లగొడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులు తక్షణమే ఏఈఓ కాటన్ రాజుపై చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# బీజేపీ మండలాధ్యక్షుడు చంద్రమౌళికి స్నేహితుల సన్మానం



**వరంగల్ వాయిస్, సంగెం :** వరంగల్ జిల్లా సంగెం మండల బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నికైన దామెరుప్పుల చంద్రమౌళిని సోమవారం మొండ్రాయిలో స్నేహితులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చంద్రమౌళితో కలిసి పాఠశాలలో చదువుకున్న మిత్రులు ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. తమతో కలిసి ఆడుతూ పాడుతూ పెరిగిన మిత్రుడు ఒక జాతీయ పార్టీకి అధ్యక్షుడిగా ఎన్నికవడం చాలా ఆనందంగా ఉందని వారు అన్నారు. చంద్రమౌళి మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. సన్మానం అనంతరం చంద్రమౌళి మాట్లాడుతూ స్నేహితులు తనను సన్మానించడం సంతోషంగా ఉందని, ఎలాంటి ఆపద వచ్చినా వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెంతెల నాగరాజు, సింగం చంద్రమౌళి, మామిండ్ల సంపత్, గుగులోత్ సారయ్య, గుగులోత్ జగన్, గుగులోత్ యాకుబ్, ఆకుల రాజు, సలేంద్ర శ్రీధర్, ఇమ్మడి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడికి ఎమ్మెల్యే నాగరాజు నివాళి




**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం భైరాన్‌పల్లి గ్రామానికి చెందిన జక్కుల నాగరాజు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. మంగళవారం ఎంజీఎం మార్చురీలో నాగరాజు మృతదేహాన్ని సందర్శించిన ఎమ్మెల్యే, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ తంగెళ్లపల్లి తిరుపతి, హసన్‌పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, జట్టి యుగేందర్, రుద్రారపు అనిల్, రెమిడీ నితిన్ రెడ్డి, గడ్డం అరుణ్, కేతపాక భగత్, సౌరం చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంబీబీఎస్ సీటు సాధించిన ఐశ్వర్యకు సన్మానం



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** ఎస్ఆర్ఆర్ తోటలోని వాణి విద్యానికేతన్ హైస్కూల్ పూర్వ విద్యార్థిని నాగపురి ఐశ్వర్య మొదటి ప్రయత్నంలోనే సిద్దిపేటలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ఆమెను అభినందించారు. వాణి విద్యానికేతన్ చైర్మన్ సామల సుధాకర్ మాట్లాడుతూ ఐశ్వర్య నర్సరీ నుంచి పదవ తరగతి వరకు ఎంతో నిబద్ధతతో చదివిందని కొనియాడారు. ఈ విజయం పట్ల పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. ఈ విజయం తన తల్లిదండ్రులకు, పాఠశాల ఉపాధ్యాయుల కృషికి దక్కిన ఫలితమని ఐశ్వర్య అన్నారు. ఈ అభినందన కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం సామల సుధాకర్, సామల స్వరూప, మురళీకృష్ణ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# బాధితులకు గుడి వంశీధర్ రెడ్డి పరామర్శ



**వరంగల్ వాయిస్, లింగాల ఘనపురం :** మండలంలోని గుమ్మడివెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ జడ్పీటీసీ సభ్యులు గుడి వంశీధర్ రెడ్డి పర్యటించారు. ఇటీవల అనారోగ్యంతో ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు కత్తుల శ్రీనివాస్ రెడ్డిని వంశీధర్ రెడ్డి పరామర్శించారు. అనారోగ్యంతో మరణించిన కాంగ్రెస్ నాయకులు మాసోజు విశ్వనాథం కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ. 5,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరి శివకుమార్, గ్రామశాఖ అధ్యక్షుడు దండిగ ఎల్లయ్య, పార్టీ ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏవీవీ మహిళా వాకర్స్ గ్రూప్ వార్షికోత్సవం

**వరంగల్ వాయిస్, మట్టెవాడ :** ఏవీవీ మహిళా వాకర్స్ గ్రూప్ మట్టెవాడ వరంగల్ తమ మూడవ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా జరుపుకున్నారు. దాదాపు మూడు సంవత్సరాల క్రితం ఏర్పాటైన ఈ మహిళా బృందం, 50-60 సంవత్సరాల వయసులో ఉన్నప్పటికీ, టీనేజీ యువతులకు దీటుగా ఎన్నో కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. ఈ గ్రూప్‌లోని మహిళలంతా ప్రతిరోజు ఉదయం గ్రౌండ్‌కు వెళ్లి నడకతో ఆరోగ్యాన్ని పదిలపరుచుకుంటున్నారు. కేవలం నడకకే పరిమితం కాకుండా, మానసిక ఉల్లాసం కోసం విహారయాత్రలు, పుణ్యక్షేత్రాల సందర్శన వంటి కార్యక్రమాలను కూడా చేపట్టారు. మూడు సంవత్సరాలుగా ఎలాంటి విభేదాలు లేకుండా, ఒక కుటుంబంలా కలిసికట్టుగా కొనసాగడం ఈ గ్రూప్ ప్రత్యేకత. తమ వయసును మర్చిపోయి, ఆనందంగా నడక సాగించడం వల్ల తమకు ఎంతో ఆత్మవిశ్వాసం, ఆత్మబలం లభించిందని వారు పేర్కొన్నారు. సోమవారం హంటర్ రోడ్డులోని శ్రీ కన్వెన్షన్ (అన్నపూర్ణ ఫంక్షన్ హాల్) లో ఉదయం 11:30 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మహిళలంతా ఆటపాటలు, పజిల్స్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా అందరూ బతుకమ్మలను పేర్చి, తెలంగాణ పాటలతో సందడి చేశారు. ఈ వేడుకలో కాసం శిరీషతో కేక్ కట్ చేసి, అందరూ సంతోషాన్ని పంచుకున్నారు. ఈ వేడుకలు ఇలాగే కొనసాగి అందరికీ ఆదర్శంగా నిలవాలని హాజరైన మహిళలంతా ముక్తకంఠంతో హర్షం వ్యక్తం చేశారు. కుసుమ, వాసవి, దేవి, అరుణ, సుధ, హరిత, చిన్న మంజుల, జయప్రభ, శిరీష, రజిని, తులసి, ఉమా, సంధ్య, రాణి, కరుణ, శైలజ, రమాదేవి, స్వర్ణ, స్వరూప, రంగమని, సుధారాణి, జ్యోతి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



వరంగల్ వాయిస్ సినిమా
సోమవారం 22 సెప్టెంబర్ 2025





# కాంతారా చాప్టర్ 1 ట్రైలర్ విడుదల

2022లో రికార్డు సృష్టించిన 'కాంతర'.. మరోసారి దాన్ని రిపీట్ చేసేందుకు సిద్ధమైంది. దీనికి ప్రీక్వెల్‌గా 'కాంతార చాప్టర్ 1' తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. రిషబ్‌శెట్టి స్వీయ దర్శకత్వంలో ముస్తాబవుతోన్న ఈ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్ అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను ప్రభాస్ విడుదల చేశారు. రిషబ్ తన నటనతో ఆకట్టుకుంటున్నారు. రుక్మిణి వసంత్ మహారాణి పాత్రలో కనిపించారు. బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్, విజువల్స్ గూస్‌బంప్స్ తెప్పించేలా ఉన్నాయి. శాండల్‌వుడ్ మల్టీ టాలెంటెడ్ సెలబ్రిటీల్లో టాప్‌లో ఉంటాడు రిషబ్ శెట్టి. కాంతార సినిమాతో ఇండియన్ బాక్సాఫీస్‌ను షేక్ చేసిన రిషబ్ శెట్టి ప్రస్తుతం స్వీయ దర్శకత్వంలో కాంతార చాప్టర్ 1లో నటిస్తున్నాడు. ఈ మూవీ అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది రిషబ్ శెట్టి టీం.

# మీ ప్రేమాభిమానాలే ఇంతవాడిని చేశాయి

**47 ఏళ్ల చిత్ర ప్రయాణంపై చిరు ఎమోషన్**

తన తొలి చిత్రం 'ప్రాణం ఖరీదు' విడుదలై నేటికి 47 ఏళ్లు అయిన సందర్భంగా అగ్ర కథానాయకుడు చిరంజీవి పోస్ట్ పెట్టారు. ఆ చిత్రాన్ని గుర్తుచేసుకుంటూ అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. నటుడిగా తనకు ఈ చిత్రం ప్రాణం పోసిందన్నారు. 22 సెప్టెంబర్ 1978.. కొణిదెల శివశంకర వరప్రసాద్ అనే నేను 'ప్రాణం ఖరీదు' చిత్రంతో మీకు పరిచయమయ్యాను. ఈ సినిమా విడుదలై నేటికి 47 ఏళ్లు దిగ్విజయంగా పూర్తయ్యాయి. ఈ సినిమా ద్వారా నాకు నటుడిగా ప్రాణం పోసి.. మీ అన్నయ్యగా, కొడుకుగా, మీ కుటుంబ సభ్యుడిగా, ఒక మెగాస్టార్‌గా.. అనుక్షణం నన్ను ఆదరించి, అభిమానించిన తెలుగు సినిమా ప్రేక్షకులకు ఎప్పుడూ కృతజ్ఞుడినై ఉంటాను. నేటికి 155 సినిమాలను నేను పూర్తి చేసుకున్నాను అంటే.. అందుకు కారణం నిస్వార్థమైన మీ ప్రేమే. ఈ 47 ఏళ్లలో నేను పొందిన ఎన్నో అవార్డులు, గౌరవ మర్యాదలు నావి కావు, మీ అందరివీ, మీరందించినవి. మనందరి మధ్య ఈ ప్రేమానుబంధం ఎప్పటికీ ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నా అని చిరంజీవి తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. చిరంజీవి కథానాయకుడిగా నటించిన తొలి చిత్రం 'పునాది రాళ్లు'. అయితే, ఆ తర్వాత నటించిన 'ప్రాణం ఖరీదు' ముందుగా విడుదల కావటం గమనార్హం. కె.వాసు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో చిరు నరసింహ అనే పాత్రను పోషించారు. రావుగోపాలరావు, జయసుధ, చంద్రమోహన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఇక ఈ సినిమా విడుదలై 47 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చిరుకు సోషల్ మీడియాలో సినీ ప్రముఖులు, అభిమానులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ప్రస్తుతం చిరంజీవి నాలుగు సినిమాలతో బిజీగా ఉన్నారు. అనిల్ రావిపుడి దర్శకత్వంలో 'మన శంకర వరప్రసాద్ గారు'లో నటిస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి ఇది ప్రేక్షకుల ముందుకురానుంది . అలాగే వశిష్ట దర్శకత్వంలో 'విశ్వంభర'తో సందడి చేయనున్నారు. 2026 వేసవిలో ఈ సినిమా విడుదల కానుంది. ఈ రెండిరటితో పాటు– శ్రీకాంత్ ఓదెల, బాబీ దర్శకత్వంలో రెండు సినిమాలు లైనప్‌లో ఉన్నాయి.



# దుల్కర్ నా బెస్ట్ ఫ్రెండ్

**కొత్తలోక హీరోయిన్ కళ్యాణి**

మలయాళీ బ్యూటీ అయినప్పటికి కల్యాణి ప్రియదర్శన్ తెలుగు ప్రేక్షకులకు కూడా బాగా పరిచయం. హలో, చిత్రలహరి, రణరంగం సినిమాలతో టాలీవుడ్‌లో మంచి గుర్తింపు సంపాదించుకున్న ఈ భామ, తాజాగా విడుదలైన 'కొత్త లోక'లో సూపర్ ఉమెన్ పాత్రతో అలరించింది. ఇంతవరకు ప్రధానంగా సరదా పాత్రలు చేసిన ఆమె, ఈ సినిమాలో తొలిసారి యాక్షన్ సీన్లలో కనిపించడం ప్రత్యేకం. అయితే ఇటీ–వల ఇంటర్వ్యూలో కల్యాణి తన కెరీర్‌తో పాటు– వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఆసక్తికర విషయాలు పంచుకుంది. మా స్వస్థలం కేరళ అయినప్పటికీ నేను చెన్నై లో పుట్టి పెరిగాను. అమ్మానాన్న ఇండస్ట్రీలో ఉండటంతో చిన్నప్పటి నుంచే షూటింగ్ సెట్స్ వాతావరణం నాకు పరిచయం. అక్కడి నుంచే సినిమాలపై ఆసక్తి పెరిగింది. 2017లో 'హలో' ద్వారా టాలీవుడ్‌లో హీరోయిన్‌గా అడుగు పెట్టాను. అప్పటి వరకు ఎక్కువగా లైట్ హార్టెడ్ రోల్స్ మాత్రమే చేసాను. కానీ 'కొత్త లోక' కోసం నేను ఆరు నెలలు స్పెషల్ ట్రైనింగ్ తీసుకుని యాక్షన్ సీక్వెన్స్ చేశాను. ఇది నాకు కొత్త అనుభవం అని చెప్పింది. అలాగే తన స్నేహితుడు దుల్కర్ సల్మాన్ గురించి మాట్లాడుతూ.. సినీ ఇండస్ట్రీలో నాకు దుల్కర్ బెస్ట్ ఫ్రెండ్. నాకు ఏ కష్టం వచ్చినా, ఏ సమస్య ఎదురైనా, లేదా ఏదైనా సలహా కావాలన్నా మొదటి ఫోన్ దుల్కర్‌కే చేస్తాను. ఆయన నాకు చాలా సపోర్ట్‌గా ఉంటారని చెప్పి తన బంధాన్ని బయటపెట్టింది. కల్యాణి ప్రస్తుతం మలయాళం, తెలుగు సినిమాల్లో వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉంటూ, విభిన్న పాత్రల ద్వారా తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకోవాలని ప్రయత్నిస్తోంది.



# పవన్ ఓజీ ట్రైలర్ విడుదల



**కత్తితో కనిపించిన పవన్**

పవన్ కల్యాణ్ అభిమానులతోపాటు– తెలుగు సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూసిన 'ఓజీ' –ట్రైలర్ వచ్చేసింది. ఆదివారం ఉదయమే రిలీజ్ చేస్తామని ఊరించిన చిత్ర బృందం.. తాజాగా విడుదల చేసింది. పవన్ కల్యాణ్ స్టైలిస్ లుక్స్, తమన్ నేపథ్య సంగీతం ట్రైలర్‌లో హైలైట్‌గా ఉన్నాయి. సుజీత్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో పవన్ గ్యాంగ్‌స్టర్ ఓజాస్ గంభీరగా నటించిన సంగతి తెలిసిందే. బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ విలన్ పాత్ర పోషించారు. ప్రియాంక మోహన్ హీరోయిన్. ఈ సినిమా ఈ నెల 25న బాక్సాఫీసు ముందుకు రానుంది. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ నటించిన ఓజి ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. వర్షం కురిసినా అభిమానుల తాకిడి ఏమాత్రం తగ్గలేదు. వేలాది మందితో స్టేడియాం కిక్కిరిసిపోయింది. పవన్ కల్యాణ్ స్టేజీపైకి కత్తిని చేతిలో పట్టుకుని మెగా స్టైల్లో వేదికపైకి ఎంట్రీ– ఇవ్వడం అభిమానులకి మాంచి కిక్ ఇచ్చింది. పవనన్నా ఎలివేషన్ ఓ రేంజ్‌లో ఉందని కామెంట్ చేస్తున్నారు.. ఈ ఎంట్రీకి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మరోవైపు పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్, జనసైనికులు మాత్రం చాలా రోజుల తర్వాత పవన్ కళ్యాణ్‌ని మళ్లీ సినిమాటిక్ లుక్‌లో చూశామని, అదిరిపోయిందంతే అని కామెంట్ చేస్తున్నారు. ఇక ఈ వేడుకలో పవన్ కళ్యాణ్ చేసిన కామెంట్స్ నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. సుజీత్ నాకు పెద్ద అభిమాని. కథను ముక్కలు ముక్కలుగా చెప్పినా, డైరెక్షన్‌లో మాత్రం అదరగొట్టాడు. థమన్ ఈ సినిమాకు ఇంకో హీరో లాంటివాడు. ఈ సినిమాలో నేను బాగా ఇన్వాల్వ్ అయ్యాను... డిప్యూటీ– సీఎం అన్న విషయమే మర్చిపోయాను, అని మాట్లాడి అభిమానులను ఆకట్టుకున్నారు పవన్ కళ్యాణ్.ఖుషి సినిమా తరువాత నా ఫ్యాన్స్ ఎంతో ఆత్రుతగా ఒక సినిమా కోసం ఎదురుచూస్తున్నారని తెలిసింది. ఇప్పుడు అదే సినిమా ఓజి అని చెప్పారు. ఇక సుజిత్ టీమ్ చాలా బాగుంది. ఇలాంటి టీమ్ నా మొదట్నుంచి ఉంటే నేను రాజకీయాల్లోకి వచ్చేవాడినే కాదు,' అంటూ పవన్ స్పెషల్‌గా సుజీత్ టీ–మ్‌ను పొగడ్తలతో ముంచెత్తారు.

# శరన్నవరాత్రోత్సవాలకు అంకురార్పణ

- భద్రకాళి ఆలయంలో ప్రారంభమైన ఉత్సవాలు
- బాలాత్రిపుర సుందరిగా అమ్మవారి దర్శనం
- పోటెత్తిన భక్తులు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో 2025 విశ్వావసు నామ సంవత్సర శ్రీ భద్రకాళి దేవి శరన్నవరత్ర మహోత్సవములు సోమవారం అత్యంత వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 4 గంటలు నిత్యహ్నికం నిర్వర్తించిన పిమ్మట అర్చకులు అమ్మవారికి ఉత్సవానుజ్ఞ ప్రార్ధన జరిపారు. అమ్మవారు అనుగ్రహించిందన్న సూచన రాగానే గణపతి పూజ, పుణ్యహావాచనం, ఉత్సవ పూర్వాంగ విధి నిర్వహించిన పిమ్మట అమ్మవారికి పూర్ణాభిషేకం కన్నుల పండువగా సాగింది. పంచామృతాలు, పంచోధకాలు, ఔషధులు, వృక్షపల్లవ కషాయాలు, సుగంధ ద్రవ్యాలు ఇత్యాది పలు విధములైన వస్తు సంభారములతో రెండు గంటల పాటు సాగిన ఈ అమ్మవారి అభిషేకం ఒక అమితమైన ఆనందాన్ని కలిగించింది. అనంతరం నవరాత్రులను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. భేరీపూజ అనంతరం ఉత్సవాల ద్వజారోహణం జరిపారు. అమ్మవారిని బాలాత్రిపుర సుందరిగా అలంకరించి పూజారాధనలు జరిపిన తర్వాత అమ్మవారికి ఉదయం వృషభ వాహన సేవ సాయంకాలం మృగవాహన సేవ మీద ఊరేగించారు. వృషభ వాహన సేవ మీద ఊరేగుతున్న అమ్మవారిని దర్శించడంవలన ధర్మశ్రద్ధ, మృగ వాహన సేవమీద ఊరేగుతున్న అమ్మవారిని దర్శించడం వలన చంచలత్వాన్నివీడి మనస్సు సాధనలో నిమగ్నమై సాధకుడి సాధన సక్రమంగా సాగుతుందని భద్రకాళి శేషు తెలిపారు. అదే విధంగా బాలా త్రిపురసుందరి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించిన భక్తులకు కుండలినీ శక్తి జాగృతమై సాధనకు ఆటంకం కలిగిస్తున్న అసూర శక్తులను దూరం



చేస్తుంది. కుండలినీ శక్తి జాగృతమైన సాధకులకు సకలార్ధసిద్ధి కలుగుతుంది. ఈ రోజు ఉభయ దాతలైన ప్రముఖ పారిశ్రామికవేత్త బాసాని విశ్వప్రకాశ్–శోభ దంపతులు, బాసాని సాయి వీక్షిత్ రాజ్–డాక్టర్ నిహంతి దంపతులు, బాసాని కావ్యత్, హైదరాబాద్ వాస్తవ్యులు దొంతుల కృష్ణారెడ్డి–సుధా దంపతులు, తోట కిరణ్ కుమార్–కీర్తి దంపతులు, మహేష్ జాజు–భావన జాజి దంపతులు, దేవరాజ్ బజాజ్–సుశీల దంపతులకు పూజానంతరం అమ్మవారి శేషవస్త్రములు బహుకరించి ప్రసాదములు ఆందజేశారు. తదుపరి నవరాత్రులలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేద పారాయణం, మాన్యుసూక్త సహస్రావర్తన పురస్సర మారుతి యాగం, శత చండీ యాగం, మహారుద్ర యాగం, గణేశ యాగం, సుదర్శన యాగం, సౌరయాగం, మహాలక్ష్మి యాగం, దశమహావిద్య యాగం, దుర్గా యాగం, సరస్వతి యాగం నిర్వహించుటకు దాతలచే యాగ సంకల్పం చేయించి యాగములు ప్రారంభించారు. అనంతరం సాయంకాలం ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతో అలరించాయని ఆలయ కార్యనిర్వాహణాధికారి, సహాయ కమిషనర్ రామల సునీత తెలిపారు. లాకర్ దాచిన అమ్మవారి బంగారు ఆభరణములను కట్టుదిట్టమైన భద్రతా సిబ్బందితోపాటు, ఆలయ ఉద్యోగుల సమక్షంలో ఆలయానికి తరలించి అమ్మవారికి అలంకరించినట్లు ఆవె వెల్లడించారు. శరన్నవరాత్రుల్లో భాగంగా మొదటి రోజు భద్రకాళి దేవాలయానికి భక్తులు పోటెత్తారు.



## శ్రీ త్రిశక్తి పీఠంలో..

వరంగల్ నగరంలోని గోపాల స్వామి గుడి సమీపంలోని శ్రీ త్రిశక్తి పీఠంలో సోమవారం అమ్మవారు బాలా త్రిపుర సుందరిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచనం, నవగ్రహ పూజ, సర్వతోభద్ర మండల పూజ, కలశస్థాపన శ్రీ చక్ర పంచామృత అభిషేకం, చతుష్షష్టి పూజ మహా మంగళహారతి, శ్రీ మహాగణపతి హోమం మహా వైభవంగా నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు ఉష అనిల్ కుమార్ దంపతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## శంకర మఠంలో..

శ్రీ శృంగేరి శారద పీఠాధిపతులు, ఉభయ జగద్గురువులు శ్రీ భారతి తీర్థ మహాస్వామి, శ్రీ విధుశేఖర భారతీ స్వామి అనుగ్రహ ఆశీస్సులతో శ్రీ శారద శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం వరంగల్ నగరం శ్రీనివాస కాలనీలోని శ్రీ శృంగేరి శంకరమఠంలో శ్రీ శృంగేరి సాంప్రదాయంగా కన్నుల పండుగగా ప్రారంభమయ్యాయి. ప్రధానార్చకులు సంగమేశ్వర జోషి ఆధ్వర్యంలో అర్చకులు చంద్రశేఖర శర్మ , బలరాం మిశ్రాలు ఉదయం గోపూజ, సంకల్పం, గణపతి పూజ, పుణ్యవచనం, శ్రీ శారద కల్పోక్త విశేష పూజలు చేశారు. సామూహిక లలితా సహస్రనామ పారాయణం, మహా మంగళ హారతులు అనంతరం శ్రీ శారదా అమ్మవారినీ భక్తులు దర్శనం చేసుకున్నారు. శ్రీ శారదా శరన్నవరాత్రి ఉత్సవాల తొలిరోజు డాక్టర్ పోలా నటరాజ్ శర్వాణి దంపతులు గణపతి హోమం చేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ శంకర సేవా సమితి సభ్యులు భక్తులకు సేవలు అందించారు.

# అభివృద్ధి సంక్షేమమే లక్ష్యం

- పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అభివృద్ధి–సంక్షేమ పథకాలు రెండు కళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హనుమకొండ అంబేద్కర్ భవనంలో సోమవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి – షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులతో పాటు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయని రాజేందర్ రెడ్డితో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగ 135 మంది లబ్ధిదారులకు రూ.1,35,15,600 విలువైన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, 128 మంది లబ్ధిదారులకు రూ.43,28,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. 262 మందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలు అందించారు. ఈ సందర్భంగా కడియం కావ్య మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులపై వడ్డీలు కడుతూనే, కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను నిరంతరంగా అమలు చేస్తోందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ నిజమైన పేదల ప్రభుత్వం అని, బడుగు–బలహీన వర్గాలకు అండగా ఉంటూ అన్ని వర్గాల ప్రజలకు రక్షణ కవచంగా నిలుస్తోందని డా. కడియం కావ్య తెలిపారు. కాంగ్రెస్ మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం అని స్పష్టం చేశారు. వరంగల్‌లో గత ఇరువై ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, కాంగ్రెస్ పాలనలో ఒక్కొక్కటిగా పూర్తి అవుతున్నాయని ఎంపీ పేర్కొన్నారు. ప్రజల నమ్మకానికి తగిన విధంగా అభివృద్ధి, సంక్షేమ రంగాలలో సమతౌల్యంగా ముందుకు సాగడం కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎంపీ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.



# దుర్గామాతను సేవించిన డాక్టర్ మార్త రమేష్

వరంగల్ జిల్లా గీసుకొండ మండలం ఎలుకుర్తి హవేలీ గొల్లపల్లిలో ప్రతిష్టించిన దుర్గా మాత అమ్మవారిని నిమ్స్ అనుసంధానాధికారి డాక్టర్ మార్త రమేష్ సోమవారం దర్శించుకున్నారు. అష్ట ఐశ్వర్యాలు అందించే అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు డాక్టర్ మార్త రమేష్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు.

–వరంగల్ వాయిస్, గీసుకొండ

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE. EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com